క్లుప్తంగా

నేడు కల్యాణోత్సవం

జైనథ్: మండలంలోని కూర గ్రామంలోని వేంకటేశ్వర ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం పద్మావతి, అలివేలిమంగ సమేతుడైన స్వామి వారి కల్యాణోత్సవాన్ని సోమవారం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని గ్రామస్తులు కోరారు.

సమసమాజ స్థాపనే కమ్యూనిజం లక్ష్యం



సభ్యత్వం తీసుకుంటున్న కాలనీవాసులు

ఎదులాపురం: సమసమాజ స్థాపనే కమ్యూనిజం లక్ష్యమని సీపీఐ జిల్లా కార్యదర్శి ముడుపు ప్రభాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని శాంతినగర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. కాలనీకి చెందిన రవి, శంకర్, కళావతి, భూమన్న, శ్రీనివాస్, రాజలింగు, సింధుబాయికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం సభ్యత్వ రసీదులు అందించారు. కార్యక్రమంలో సీపీఐ పట్టణ అధ్యక్షుడు ఎస్.అరుణ్ కుమార్, సీనియర్ నాయకులు మధుసూదన్, కాలనీవాసులు, మహిళలు పాల్గొన్నారు.

గ్రామ దేవతలే గ్రామాలకు రక్ష

ఆదిలాబాద్: గ్రామ దేవతలే గ్రామాలకు రక్ష అని శ్రీరామచంద్ర గోపాలకృష్ణ మఠాధిపతి యోగానంద సరస్వతి స్వామి అన్నారు. జిల్లా కేంద్రంలోని వేములవాడ బద్ది పోచమ్మగా ప్రసిద్ధిగాంచిన కోలిపుర బద్ది పోచమ్మ ఆలయ క్యాలెండర్‌ను ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి హారతులిచ్చారు. విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు దశరథ్ పటేల్, బెల్లూరి అయ్యప్ప ఆలయ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సూర్యకాంత్, రవీందర్, గాజరి చంద్రశేఖర్, ప్రభాకర్ లింగం, రాచర్ల సంతోష్, రాకేష్ గుండావారు, రవీందర్ గౌడ్ పాల్గొన్నారు.

సంత్ సేవాలాల్ జయంతి కమిటీ ఎన్నిక



ఎన్నికైన కమిటీ సభ్యులు

ఆదిలాబాద్‌రూరల్: సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి జిల్లా కమిటీని ఆదివారం జిల్లా కేంద్రంలోని సంఘ భవనంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రాథోడ్ సురేష్ నాయక్, గౌరవ అధ్యక్షుడిగా రాథోడ్ రామారావ్, ప్రధాన కార్యదర్శిగా పవార్ దేవిదాస్, ఉపాధ్యక్షుడిగా ఆడే సురేష్, హీరాలాల్ రాథోడ్ నాయక్, రాథోడ్ బాబులాల్, శేషరావు నాయక్, ఆడే సునిల్, కార్యదర్శులుగా రుపావత్ అమర్‌సింగ్, సంజీవ్‌నాయక్ రాథోడ్, రాథోడ్ భీంరావ్, మహిళ ప్రతినిధులుగా తిలావత్ సమున బాయి, దేవుకబాయి, ప్రచార కార్యదర్శులుగా జాదవ్ సుభాష్, మోహన్ నాయక్, లాల్ జాదవ్, సేవాదాస్, క్రిష్ణా నాయక్‌లను ఎన్నుకున్నారు.

'ప్రజలపై ఆర్థికభారం మోపడం సరికాదు'

ఆదిలాబాద్‌టౌన్: ప్రజలపై ఏసీడీ పేరిట ఆర్థిక భారం మోపడం సరికాదని టీఎస్ ఎన్‌పీడీసీఎల్ రిటైర్డ్ సీజీఎం మహ్మద్ యూనుస్ ఒక ప్రకటనలో అన్నారు. 2004 నుంచి 2016 వరకు సీఎండీ బాధ్యతలు తీసుకున్నప్పటి నుంచి ఏసీడీ విధించి ఉంటే వినియోగదారుడికి ఇబ్బందులు ఎదురయ్యేవి కావన్నారు. ఏసీడీకి వడ్డీ లేకుండా నాలుగు వాయిదాల పద్ధతిలో వినియోగదారులు చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు.

లక్ష్యంతో చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలి

నేరడిగొండ: విద్యార్థులు లక్ష్యంతో చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని సివిల్ సప్లయ్ డీఎం సుధారాణి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలను సభ్యులతో కలిసి పరిశీలించారు. చదువుతోనే సమాజంలో గుర్తింపు ఉంటుందని, విద్యార్థులు కష్టపడి ప్రభుత్వ కొలువులు సాధించాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. పాఠశాలకు ఫ్యాన్‌లు అందజేశారు. ఆమె వెంట సంతోష్, సుధాకర్ ఉన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

బోథ్: దివ్యాంగుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని రాష్ట్రీయ వికలాంగ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జక్కుల నారాయణ డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో దివ్యాంగుల సమస్యలపై అవగాహన కల్పించారు. దివ్యాంగులకు 5 శాతం రిజర్వేషన్ అమలు చేయాలన్నారు. డబుల్ బెడ్‌రూం ఇళ్లు కట్టివ్వాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు ఇసాక్ అలీ, విమల, జక్కుల వెంకటేష్, కస్తూర్ సింగ్, మణికంఠ, శివకుమార్, సుజాత పాల్గొన్నారు.

నిర్మించారు.. వదిలేశారు



నిరుపయోగంగా మినీ ట్యాంకు

- నీటి ట్యాంకుల నిర్వహణ అస్తవ్యస్తం
- తాగునీటికి తప్పని తిప్పలు

నేరడిగొండ: డివిజన్‌లోని పెన్‌గంగ ఫోర్‌లైన్ జాతీయ రహదారి నుంచి నిర్మల్ డివిజన్‌లోని సోన్ బ్రిడ్జి జాతీయ రహదారి (బైపాస్) వెంట ప్రయాణికుల దాహార్తి తీర్చేందుకు నిర్మించిన నీటి ట్యాంకుల నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. వీటి నిర్వహణను గత కొద్దికాలంగా గాలికి వదిలేశారు. నీటి ట్యాంకుల్లో నీటిని అందుబాటులో ఉంచాల్సిన నిర్వాహకులు తమ బాధ్యతను విస్మరిస్తున్నారు. ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాల్సిన ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో రహదారి వెంబడి నిర్మించిన వాటర్ ట్యాంకులు ఖాళీగా దర్శనమిస్తున్నాయి.

నిర్వహణ మరిచారు..

జాతీయ రహదారుల పక్కన బస్‌స్టాప్‌ల వద్ద పలుచోట్ల ప్రయాణికుల సౌకర్యార్థం వాటర్ ట్యాంకులు నిర్మించారు. వీటి నిర్వహణ బాధ్యత అంతా రహదారి నిర్మించిన గుత్తేదారులు చూసుకోవాల్సి ఉంటుంది. వీటిని ప్రతీరోజు పర్యవేక్షించాలి. నీటిని అందుబాటులో ఉంచాలి. ఎప్పటికప్పుడు వాటిని శుభ్రపర్చాలి. తాగునీటిని అందించేలా చూడాలి. కానీ వీటి నిర్వహణను ఎవరూ పట్టించుకోవడం లేదు. దీంతో అత్యవసర సమయంలో ప్రయాణికులకు తిప్పలు తప్పడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వాటర్ ట్యాంకులను వినియోగంలోకి తేవాలని పలువురు కోరుతున్నారు.

నీటి సౌకర్యం కల్పించండి



ఎన్‌హెచ్‌ఏఐ పక్కన బైపాస్ రహదారి వెంట నీటి ట్యాంకులు నిర్మించారు. ప్రయాణికుల దాహార్తి కోసం నిర్మించిన ట్యాంకుల్లో నీరు ఉండడం లేదు. దీంతో వివిధ ప్రాంతాల నుంచి వచ్చే ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. వెంటనే ట్యాంకులను శుభ్రపర్చి నీటి సౌకర్యం కల్పించాలి.

– తొడసం శంకర్, తుడుందెబ్బ డివిజన్ అధ్యక్షుడు, నేరడిగొండ

చర్యలు చేపడుతాం

బైపాస్ పక్కన నిరుపయోగంగా మారిన మినీ ట్యాంకుల్లో నీటి సౌకర్యం కల్పించేలా సంబంధిత గుత్తేదారులకు ఆదేశాలు జారీ చేస్తాం. ప్రయాణికుల దాహార్తిని తీర్చేలా చర్యలు చేపడతాం.

– శ్రీనివాస్, ఎన్‌హెచ్‌ఏఐ పీడీ

ఘనంగా పోచమ్మ బోనాలు



ఉట్నూర్: బోనాలతో వెళ్తున్న మహిళలు



బోథ్: ఆలయం వద్ద మహిళలు సందడి

ఉట్నూర్: మండల కేంద్రంలో మహిళలు ఆదివారం పోచమ్మకు బోనాలు సమర్పించారు. మండల కేంద్రంలోని పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి, ఇంటి వద్ద చలి బోనాలు పోసుకుని ఆలయానికి చేరుకున్నారు. అనంతరం పోచమ్మకు నైవేద్యాలు సమర్పించారు. పుష్యమాస అమవాస్య తర్వాత పోచమ్మకు బోనాలు నిర్వహిస్తే కోరిన కోర్కెలు తీరుతాయని భక్తుల నమ్మకం.

బోథ్: మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో ఆదివారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మహిళలు ముత్యాల పోచమ్మకు బోనాలు సమర్పించారు. అనంతరం భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు.

ఆలయ వార్షికోత్సవం



భజన చేస్తున్న భక్తులు

జైనథ్: మండలంలోని పార్డి(కె)గ్రామంలో ఆదివారం మురళీకృష్ణ ఆలయ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సత్సంగ్ భక్తులు స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం స్వామి వారి అభిషేకం గావించి, భజనలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

నిరాలలో భక్తమేళా

జైనథ్: మండలంలోని నిరాల గ్రామంలో సద్గురు అడానేశ్వర్ బాబా భక్తమేళాను ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. బాబా చిత్రపటాలను బంతి పూలతో అలంకరించి, శోభాయాత్ర నిర్వహించారు. భక్తులు సంకీర్తనలు పాడుతూ, నృత్యం చేస్తూ పల్లకి సేవలో పాల్గొన్నారు.

భీమన్న దేవుడికి పూజలు



పూజలు చేస్తున్న మహిళలు

ఇచ్చోడ: మండలంలోని సిరిచెల్మలో ఆదివారం భీమన్న దేవుడికి మహిళల ప్రత్యేక పూజలు చేశారు. ప్రతీ ఏడాది నిర్వహించే భీమన్న జాతర సందర్భంగా ముందుగా ఇక్కడ పూజలు చేసి నైవేద్యాలు సమర్పిస్తారు. అనంతరం భీమన్న ఆలయం వద్దకు వెళ్లి పూజలు చేయడం ఆనవాయితీగా వస్తున్నదని మహిళలు తెలిపారు.

గణపతి కల్యాణోత్సవం

ఆదిలాబాద్: జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆస్పత్రి ఆవరణలో గణపతి కల్యాణోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్ఛరణాల మధ్య భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో సనాతన హిందూ ఉత్సవ సమితి జిల్లా అధ్యక్షుడు ప్రమోద్ కుమార్ ఖత్రి, జిల్లా గిరిజన క్రీడల అభివృద్ధి అధికారి పార్థసారథి, కొత్తవార్ రాజేశ్వర్, గేడం మాధవ్ పాల్గొన్నారు.

జైనథ్‌లో దొంగల భయం



పోలీసులతో గస్తీ నిర్వహిస్తున్న గ్రామస్తులు

జైనథ్: మండలంలో దొంగల భయం పట్టుకుంది. ఆదివారం రాత్రి మహారాష్ట్రకు చెందిన ఒక వ్యక్తి ఇన్నోవా వాహవాహనంతో మండల కేంద్రం గుండా వెళ్లే అంతరాష్ట్రీయ రహదారిపై అనుమానాస్పదంగా కనిపించాడు. స్థానికులు అతన్ని పట్టుకొని ఆరా తీశారు. అనంతరం పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసుల విచారణలో వ్యక్తులు మహారాష్ట్ర నుంచి జైనథ్‌లో దిగారని, అర్ధరాత్రి తిరిగి వస్తామని చెప్పి వెళ్లినట్లు పోలీసులకు డ్రైవర్ వివరించాడు. అయితే స్థానికులు మాత్రం వచ్చిన వారు దొంగలే అయి ఉంటారని అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

దొంగల కోసం గాలింపు

బోథ్: చెడ్డిగ్యాంగ్ మండల వాసులకు కంటి మీదా కునుకు లేకుండా చేస్తుంది. ఇటీవల పొచ్చెరలో బైక్ దొంగతనం చేయగా, కన్గుట్ట శివారులోని పలు చేలల్లో దొంగలు సంచరిస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. పొచ్చెర, కన్గుట్ట, కౌఠతో పాటు బోథ్ పట్టణ శివారులో అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తున్నారు. కౌఠ గ్రామంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న ఓవ్యక్తిని ఆదివారం గ్రామస్తులు పట్టుకున్నారు. రాత్రి వేళలో పోలీసులతో పాటు గ్రామస్తులు గస్తీ నిర్వహిస్తున్నారు.

'ప్రజలను మోసం చేస్తున్న బీఆర్‌ఎస్'



పార్టీలోకి ఆహ్వానిస్తున్న పాయల్ శంకర్

ఆదిలాబాద్: ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరిస్తూ బీఆర్‌ఎస్ నాయకులు ప్రజలను మోసం చేస్తున్నారని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాయల్ శంకర్ ఆరోపించారు. జిల్లా కేంద్రంలోని క్రాంతినగర్ కాలనీలో పలువురు బీజేపీలో చేరారు. ఈసందర్భంగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పట్టణ అభివృద్ధి కోసం రూ.100 కోట్ల నిధులు విడుదల చేస్తే అభివృద్ధి చేసిన దాఖలాలు లేవన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు ఆదినాథ్, వేణుగోపాల్, జోగు రవి, దినేష్ మటోలియా, లాలా మున్న, రాజేష్, శ్రీనివాస్, ధోని జ్యోతి, సునంద రెడ్డి, పద్మ, రేఖ, సుభాష్ పాల్గొన్నారు.

బోథ్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలి



మాట్లాడుతున్న కళవేణి శంకర్

బోథ్: బోథ్ నియోజకవర్గం అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కళవేణి శంకర్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని షాదీఖానాలో సీపీఐ నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. పత్తి రైతులకు రూ.15వేల గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం నియోజకవర్గ స్థాయి కమిటీని ఎన్నుకున్నారు. కార్యదర్శిగా భారతాల గోవర్ధన్, సహాయ కార్యదర్శిగా శ్రీనివాస్, కోశాధికారిగా దేవిదాస్‌లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ముడుపు ప్రభాకర్‌రెడ్డి, నళినిరెడ్డి, దేవేందర్, భాస్కర్, కేశవ్, షేక్ షాకీర్, గోదావరి, దాసు, సురేష్ పాషా పాల్గొన్నారు.

బెదిరింపులకు పాల్పడిన వ్యక్తిపై కేసు

ఎదులాపురం: అద్దె ఇవ్వకపోగా ఇంటి యజమానిపై బెదిరింపులకు పాల్పడిన వ్యక్తిపై టుటౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్సై విష్ణు ప్రకాశ్ తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్‌కి చెందిన మహదేవ చంద్రమోహన్ రావుకు ఆదిలాబాద్ పట్టణంలోని విద్యానగర్ కాలనీలో ఇల్లు ఉంది. ఆయన రూపేశ్ అనే వ్యక్తికి స్కూల్ కోసం అద్దెకు ఇచ్చాడు. కరోనా సమయం 2020లో రూపేశ్ స్కూల్ మూసేశాడు. అంతే కాకుండా తన ఫ్రెండ్ సంతోష్‌కి అద్దెకు ఇచ్చాడు. సదరు వ్యక్తి అద్దె ఇవ్వకపోగా, అద్దె అడిగితే చంపేస్తానని బెదిరింపులకు పాల్పడ్డాడు. దీంతో చంద్రమోహన్ టుటౌన్‌లో ఫిర్యాదు చేశాడు. ఈమేరకే కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

నలుగురికి గాయాలు

ఆదిలాబాద్‌రూరల్: మండలంలోని అంకోలి, లోకారి గ్రామాల మధ్యలో ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురికి స్వల్ప గాయాలు అయ్యాయి. 108 సిబ్బంది తెలిపిన ప్రకారం.. ఆదిలాబాద్ నుంచి లోకారి గ్రామానికి బైక్‌పై వెళ్తుండగా.. రెండు బైకులు ఢీకొన్నాయి. ఈప్రమాదంలో జ్ఞానేశ్వర్‌కు తీవ్ర గాయాలు కాగా.. దేవ్‌బాయ్, దేవ్‌రావ్, హరిదాస్‌లకు స్వల్ప గాయాలు అయ్యాయి. వీరిని రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి గల కారణాలు తెలియరాలేదు.

సీసీకెమెరాలు ఏర్పాటు చేయాలి

బజార్‌హత్నూర్: ఆదిలాబాద్ పట్టణంతో పాటు, ఇతర గ్రామాల్లో దొంగలు తిరుగుతున్నారని, అన్ని గ్రామాల్లో సీసీకెమెరాలు ఏర్పాటు చేయాలని యువచైతన్య యూత్ సభ్యులు పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌హెచ్‌వో రామకృష్ణకు వినతిపత్రం అందజేశారు. ప్రతిరోజు రాత్రి పెట్రోలింగ్ నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో పీసీ భూమేష్, యూత్ సభ్యులు బాలేరావ్ నగేష్, పడిపెల్లి ధనుంజయ్, కొంగర్ల ప్రశీత్, విశ్వేశ్వర్, అల్కే ఉదయ్, బంటి, తదితరులు పాల్గొన్నారు.

దుర్గం శేఖర్‌కు సన్మానం



సన్మానిస్తున్న దళితసంఘాల నాయకులు

ఆదిలాబాద్‌టౌన్: ఉత్తమ స్వచ్ఛంద సంస్థగా అవార్డు అందుకున్న దుర్గం ట్రస్ట్ చైర్మన్ దుర్గం శేఖర్‌ను దళిత సంఘాల నాయకులు సన్మానించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని బుద్ధవిహార్‌లో సత్కరించారు. దళిత సంఘాల నాయకుడు ప్రజ్ఞకుమార్ మాట్లాడుతూ.. పేదల పిల్లల చదువుకు అండగా నిలుస్తున్నారని, మరిన్ని సేవ కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో రాజు, ఉదయ్‌కుమార్, పూజ, రాహుల్, నరేష్, ప్రమోద్, అశోక్ పాల్గొన్నారు.

రోడ్డునూ కబ్జా చేశారు



కైలాస్‌నగర్: జిల్లా కేంద్రంలోని టీచర్స్‌కాలనీ లో జనం రాకపోకలు సాగించే ఓ రోడ్డునే ఏకంగా కబ్జా చేశారు. రహదారిని ఆక్రమించడంతో పాటు చుట్టూ పెన్సింగ్ వేసి, అందులో ఇంకుడు గుంతను సైతం నిర్మించారు. తాజాగా అందులో మొక్కలు నాటేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. దీనిపై కాలనీవాసులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ ఆక్రమణపై మున్సిపల్ టీపీఎస్ సాయికిరణ్‌ను ఫోన్‌లో సంప్రదించగా ఆయన లిఫ్ట్ చేయలేదు.

ల్యాబ్ టెక్నీషియన్ల సమస్యలు పరిష్కరిస్తాం



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే జోగు రామన్న

ఆదిలాబాద్: మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ల సమస్యలు పరిష్కరిస్తామని ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. ఆదివారం పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ.. ఉద్యోగుల సమస్యలను సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా చర్యలు చేపడుతామన్నారు. కార్యక్రమంలో టీఎన్జీవోఎస్ జిల్లా అధ్యక్షుడు అశోక్, ప్రధాన కార్యదర్శి నవీన్, రత్నజాడే ప్రజ్ఞ కుమార్, పండ్ల శ్రీను పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక

ఆదిలాబాద్‌టౌన్: జిల్లా కేంద్రానికి చెందిన పలువురు బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఆదివారం ఎమ్మెల్యే జోగు రామన్న కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళ్తుందన్నారు. లక్షలాది ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగాలను కల్పిస్తుందన్నారు. అంతకుముందు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జహీర్ రంజానీ, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు అజయ్, బీసీ విభాగం పట్టణ అధ్యక్షుడు దాసరి రమేష్, జైనథ్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వేణుగోపాల్ యాదవ్, స్వరూప, మమత, ప్రహ్లాద్, భూమన్న, సంజయ్, రాము పాల్గొన్నారు.

రమాబాయి అంబేద్కర్ జయంతిని విజయవంతం చేయండి

ఆదిలాబాద్‌రూరల్: అంబేద్కర్ మహిళ మండల్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7న రమాబాయి నిర్వహించే రమాబాయి అంబేద్కర్ జయంతిని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే జోగు రామన్న పిలుపునిచ్చారు. ఆదివారం రమాబాయి మహిళ నాయకులతో కలిసి జిల్లా కేంద్రంలోని కైలాస్‌నగర్‌లో గల బుద్ధవిహార్‌లో కరపత్రాలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్సీ రైట్స్ ప్రొటెక్షన్ సొసైటీ అధ్యక్షుడు రత్నజాడే ప్రజ్ఞాకుమార్, మహిళలు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే బాపురావు

తాంసి: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు అన్నారు. ఆదివారం భీంపూర్ మండలంలో పలు అభివృద్ధి పనులను డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి కలిసి ప్రారంభించారు. వడూర్ బైరవ గుట్ట ప్రహరీ నిర్మాణం రూ.30 లక్షలు, కరంజి (టి)లో రూ.20 లక్షలతో గోదాం నిర్మాణానికి, అలాగే సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం గ్రామంలో నిర్మిస్తున్న డబుల్‌బెడ్ రూం ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. 17 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు అందజేశారు. కొజ్జన్ గూడ, టెక్డిరాంపూర్ గ్రామంలో పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సుధాకర్, వైస్ ఎంపీపీ లస్మన్న, రైతుబంధు మండల అధ్యక్షుడు అనిల్, ఆర్‌ఐ శారద, సర్పంచ్‌లు హనుమాన్ దాస్, నరేందర్, ప్రతాప్, గంగారాం, కిరణ్, రవూఫ్, రాజన్న, రమణ పాల్గొన్నారు.

'సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం'

ఇంద్రవెల్లి: ప్రజా సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని బీఎస్పీ ఖానాపూర్ నియోజకవర్గ నాయకుడు రాథోడ్ బన్సిలాల్ ఆరోపించారు. ఆదివారం బర్సన్‌పటర్ గ్రామంలో పర్యటించారు. ఈసందర్భంగా ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో ఎక్కడా చూసిన సమస్యలే ఉన్నాయన్నారు. పోడుభూములకు హక్కుపత్రాలు ఇచ్చే విషయంలో జాప్యం ఎందుకు జరుగుతుందని ప్రశ్నించారు. పేదల సంక్షేమానికి కృషి చేస్తున్నామని గొప్పలు చెప్పుకోవడం బీఆర్‌ఎస్ నాయకులు మానుకోవాలన్నారు. బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ పేదల సంక్షేమం కోసం పోరాటం చేస్తున్నారని తెలిపారు. నాయకులు అశోక్, మిర్జా ఆరిఫ్‌బేగ్, రాంప్రసాద్ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

యువకులకు సన్మానం

బజార్‌హత్నూర్: మండలంలోని దేగామ గ్రామానికి చెందిన ఎసమైన సాయికుమార్, కొత్తకొండ నవీన్‌లు శనివారం ఆర్మీలో ఉద్యోగాలు సాధించారు. వారిని ఆదివారం దేగామ గ్రామంలో యువసేన యూత్ అధ్యక్షుడు నిమ్మల ప్రశాంత్ ఆధ్వర్యంలో యూత్‌సభ్యులు శాలువతో సన్మానించారు. కార్యక్రమంలో నాసం గాంధీ, గడ్డం నితిన్, సామన్‌పెల్లి వెంకటేష్, కొడారి నరేష్, పోశెట్టి, సందీప్, మహేష్, ప్రణయ్ పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

ఉట్నూర్‌రూరల్: కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించే భారత్ జోడోయాత్ర పోస్టర్‌ను ఆదివారం ప్రెస్‌భవన్‌లో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెడ్మ భోజ్జు ఆవిష్కరించారు. చివరి రోజు అన్ని మండలాల్లో జెండా ఎగురవేయాలని, బైక్ ర్యాలీ నిర్వహించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు ఖయ్యుం, సర్పంచ్ రాహుల్, సలీం, నిసార్, హైమద్, తిరుపతి, రవి పాల్గొన్నారు.

పరామర్శ

ఇంద్రవెల్లి: మండల కేంద్రానికి చెందిన ఉపాధ్యాయుడు అనిల్ రాథోడ్ అనారోగ్యానికి గురై హైదరాబాద్‌లో చికిత్స పొంది ఇంటికి రాగా జెడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్ ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మర్సుకోల తిరుపతి, మీర్జా జిలాని బేగ్, మహ్మద్ జున్నైద్ పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ

జైనథ్: మండంలోని జున్నపాని కొలంగూడంలో నిరుపేదలకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేశారు. ఆదివారం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జోనల్ చైర్మన్ రమాకాంత్ రావు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి వినోద్ దేశ్‌పాండే, సభ్యులు విశ్వాస్, ప్రకాష్, అశోక్, కరీం అలీ, అనంత్ దేశ్‌పాండే, దయానంద్ రెడ్డి పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం నామినేషన్ల స్వీకరణ

ఆదిలాబాద్‌రూరల్: బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల ఎన్నికలను నిర్వహించేందుకు ఆదివారం జిల్లా కేంద్రంలోని సంఘ భవనంలో నామినేషన్లు స్వీకరించారు. ఎన్నికల అధికారి ప్రభాకర్ స్వామి మాట్లాడుతూ.. ఫిబ్రవరి 5న ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

మన్‌కీ బాత్‌ను వీక్షించిన బీజేపీ శ్రేణులు

జైనథ్: మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బీజేపీ శ్రేణులు ప్రధాని నరేంద్ర మోదీ మన్‌కీ బాత్ ప్రసాంగాన్ని వీక్షించారు. ఆదివారం మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షుడు కట్కం రాందాస్, బీజేపీ నాయకులు వీక్షించారు. రానున్న రోజుల్లో బీజేపీని అధికారంలోకి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో రాకేష్ రెడ్డి, బింగి వెంకన్న, రమేష్ రెడ్డి, ప్రతాప్ యాదవ్, లింగారెడ్డి పాల్గొన్నారు.